# ట్రిపుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాశక్తి - ఎచ్చెర్ల, శ్రీకాకుళం సిటీ**

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో విద్యార్థి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక విద్యార్థులు, పోలీసులు తెలిపిన కథనం మేరకు.. గుంటూరు జిల్లా ఎటి అగ్రహారం నాలుగో లైన్‌కు చెందిన పత్తిపాటి సృజన్ (20) శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియుకెటి) పరిధిలోని ట్రిపుల్ ఐటిలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ట్రిపుల్ ఐటిలోని మూడో ఫ్లోర్‌లో ఉంటున్నాడు. ప్రస్తుతం మిడ్ సెమిస్టర్ పరీక్షలు జరుగుతుండడంతో మొదటి ఫ్లోర్‌లో ఉండే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల గదికి వెళ్లి అక్కడ చదుకుంటానని చెప్పాడు. వారు పరీక్షలకు వెళ్లాక తలుపు వేసుకున్నాడు. పరీక్షలు పూర్తయ్యాక జూనియర్ విద్యార్థులు గదికి వచ్చి తలుపు కొట్టినా స్పందించకపోవడంతో, కిటికీలు తెరిచి చూసేరికి సృజన్ ఫ్యాన్‌కి వేలాడుతున్నాడు. విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తలుపులు పగులగొట్టి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి విద్యార్థి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ట్రిపుల్ ఐటి డైరెక్టర్ కెవిజిడి బాలాజీ, ఎఒ మునిరామకృష్ణ, సిఐ అవతారం, ఎస్ఐ సందీప్‌కుమార్ రిమ్స్‌లో మృతదేహాన్ని, అనంతరం క్యాంపస్‌లో ఉరి వేసుకున్న గదిని పరిశీలించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు క్యాంపస్‌ను పరిశీలించి తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతుండడం వల్లే మనస్తాపంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటాడని భావిస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

## సివిల్స్‌కు ఉచిత శిక్షణ : మంత్రి డోలా

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ఎస్‌సి, ఎస్‌టి యువతకు యుపిపిఎస్‌సి (సివిల్స్) పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 340 మంది ఎస్‌సి, ఎస్‌టి యువతకు సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో డిసెంబరు 10 నుంచి వచ్చే ఏప్రిల్ 10 వరకూ, 4 నెలల శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వు చేయనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని మంత్రి తెలిపారు.

# కౌలు రైతులకు రూ.2 లక్షలు హామీ లేని రుణాలు

- 'రాయబారం'లో ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

కౌలు రైతులకు ఎటువంటి హామీ లేకుండా రూ.2 లక్షల రుణాన్ని అందజేయాలని, రైతు మిత్ర జాయింట్ లయబులిటీ గ్రూపులు (జెఎల్‌జి) పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం.. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు)ను డిమాండ్ చేసింది. విజయవాడలోని నాబార్డు రాష్ట్ర కార్యాలయం వద్ద కౌలు రైతులతో సామూహిక రాయబారం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కౌలు రైతులకు బ్యాంకులు రుణాలిచ్చే సమయంలో రిజర్వు బ్యాంకు నియమాలను పాటించడం లేదన్నారు. కేవలం రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు రుణాలిస్తున్నారని తెలిపారు.

దీనివల్ల కౌలు రైతులు వ్యవసాయ ఖర్చుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల భారాన్ని మోస్తున్నారని చెప్పారు. ఈ అప్పుల భారం నుంచి బయటపడలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి నుంచి కౌలు రైతులు బయట పడాలంటే రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు ప్రతి కౌలు రైతుకు రూ.2 లక్షల మేర బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా నాబార్డు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాబార్డు అధికారులకు వినతిప్రతాన్ని అందజేశారు. జెఎల్‌జి గ్రూపులు ఏర్పాటులో నాబార్డు కీలకపాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం ఈ గ్రూపులను పునరుద్ధరించి రుణాలు మంజూరు చేయడంతోపాటు, రుణ పరిమితిని పెంచాలని, కొత్త గ్రూపులు ఏర్పాటుకు అవకాశం ఇచ్చి గ్రూపులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా నాబార్డు సిజిఎం గోపాల్, ఎజిఎం ఎంఎస్ఆర్ మూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో అంశాలను పరిశీలించి పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

రుణాల మంజూరులో సమస్యలు ఉన్న వారి వివరాలను అందజేస్తే ఆయా శాఖలకు పంపి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి రంగారావు, సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచి మాతంగి ఆంజనేయులు, సురేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యు స్నాతకోత్సవంలో విద్యార్థినికి గోల్డ్‌మెడల్ అందజేస్తున్న గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్

# ఉన్నత విద్య గొప్పఆస్తి

- రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్
- 75 మందికి బంగారు పతకాలు ప్రదానం

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

ఉన్నత విద్య గొప్ప ఆస్తి అని గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. భారతదేశం వంటి దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు ఉన్న చోట ఉన్నత విద్య గొప్ప ఫలితాలను అందిస్తుందని చెప్పారు. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవాన్ని బుధవారం యూనివర్సిటీ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. వృత్తి విద్యతో సహా ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని 2035 నాటికి 50 శాతానికి పెంచడం జాతీయ విద్యా విధానం లక్ష్యమని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ కొత్త ద్వారాలను తెరుస్తుందని,

సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి సాధనాలను అందిస్తుందని, ఇది విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని వివరించారు. తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్నాతకోత్సవంలో 75 మందికి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఎఎం గ్రీన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, శాస్త్రవేత్త ఎస్ఎస్‌వి రామకుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి వెంకట బసవరావు యూనివర్సిటీ నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం ఎ క్యాంప్ మాంటిస్సోరి పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు గవర్నర్ హాజరయ్యారు. స్నాతకోత్సవంలో ఎపి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తి, ఎంపి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్‌పి విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఫుడ్ పాయిజన్

- ఆస్పత్రిలో చేరిన ఆరుగురు బాధితులు

**ప్రజాశక్తి - బొబ్బిలి**

విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలోని గొల్లపల్లిలో ఫుడ్‌పాయిజన్‌తో ఆరుగురు ఆస్పత్రి పాలయ్యారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గొల్లపల్లిలోని దళిత కాలనీలో ఆదివారం రాత్రి భవానీ స్వాములు పడిపూజ నిర్వహించి భోజనాలు పెట్టారు. ఆ ఆహారం కలుషితం కావడంతో మూడురోజులుగా ఆరుగురు వాంతులు, విరేచనాల బారిన పడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో కోరపు రామకృష్ణ, రెయ్యి రామకృష్ణ, రెయ్యి మహేష్, తొంప తామేశ్వరి ఉన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఎన్.సన్యాసిరావు, డి.మోహన్ చికిత్స పొందుతున్నారు. వీరంతా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న అధికారులు గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులు చేపట్టారు. కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు.

# మొంథాతో ప్రభుత్వాస్పత్రులకు రూ.13.13 కోట్ల నష్టం

- మంత్రికి వివరాలు అందచేసిన అధికారులు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభుత్వాస్పత్రులకు రూ.13.13 కోట్ల నష్టం జరిగిందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆ శాఖ అధికారులు తాత్కాలిక ప్రతిపాదనలు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 ప్రభుత్వాస్పత్రుల భవనాలు దెబ్బతిన్నాయని బుధవారం ఆయనకు వివరాలు అందించారు. ఉప ఆరోగ్య కేంద్రాలు నుంచి బోధనాస్పత్రుల వరకు కలిపి 40 చోట్ల భవన నిర్మాణాలు దెబ్బతిన్నాయని ఇంజినీర్లు గుర్తించారని తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న 14 ఆస్పత్రుల భవనాలకు మరమ్మతులు చేసేందుకు రూ.9.54 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు వివరించారు.

విశాఖపట్నం జిల్లాలో 13 ఆస్పత్రులకు రూ.1.64 కోట్లు, చిత్తూరు జిల్లాలో 6 ఆస్పత్రులకు రూ.88.25 లక్షలు, విజయనగరం జిల్లాలో దెబ్బతిన్న మూడు ఆస్పత్రుల భవన నిర్మాణాల మరమ్మతులు చేసేందుకు రూ.77 లక్షల చొప్పున అవసరమని తాత్కాలిక ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఈ నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపినట్లు వివరించారు.

**పిపిపి విధానంపై అసంబద్ధ రాజకీయం : మంత్రి సత్యకుమార్**

కల్తీ మద్యం, తిరుపతి లడ్డూ, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన మాజీ సిఎం వైఎస్ జగన్ వైద్య కళాశాలల పిపిపి విధానంపై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజును సగం సీట్లకు రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించి, ఇప్పుడు విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ వైసిపి కార్యకర్తల్ని రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారని పేర్కొన్నారు.

# మస్కట్‌లో సిక్కోలు యువతి అనుమానాస్పద మృతి

**ప్రజాశక్తి - ఆమదాలవలస**

నాగమణి (ఫైల్)

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం వెదుళ్లవలసకు చెందిన సవలాపురపు నాగమణి (25) మస్కట్‌లో అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జీవనోపాధి కోసం నాలుగేళ్ల కిందట నాగమణి మస్కట్ వెళ్లారు. కొంతకాలం క్రితం మస్కట్ నుంచి ఇంటికి తిరిగి వచ్చి నాలుగు నెలల కిందట మళ్లీ ఒక ఏజెంట్ ద్వారా అక్కడకు వెళ్లారు. ఇక్కడ చాలా ఇబ్బందులు పెడుతున్నారని, ఇంటికి తిరిగి వచ్చేస్తానని మూడు రోజుల క్రితం నాగమణి తన తల్లి సరోజకు ఫోన్‌చేసి చెప్పారు. ఆ తర్వాత ఏజెంట్ ఫోన్ చేసి మీ అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని తెలియజేశారు. తన కుమార్తె మృతిపై ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి సరోజ తీసుకువెళ్లారు. ఆయన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడారు. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. తన కుమార్తె మృతికి కారణాలపై దర్యాప్తు చేయించేలా ప్రభుత్వం చొరవ చూపాలని సరోజ కోరారు.

# ఈక్విటీ ఫండ్స్‌లో తగ్గిన ఎంఎఫ్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ :** భారత స్టాక్ మార్కెట్లలో చోటు చేసుకుంటున్న అస్థిరతలు మ్యూచువల్ ఫండ్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లోనూ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ 19 శాతం తగ్గి రూ.24,691 కోట్ల పెట్టుబడులకు పరిమితమయ్యాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) ఈ గణాంకాల ప్రకారం.. సెప్టెంబర్‌లో ఈక్విటీ ఫండ్స్‌లో రూ.30,422 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. బంగారం ధరల ర్యాలీ మద్దతుతో అక్టోబర్‌లో రికార్డ్ స్థాయిలో గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి రూ.7,743 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో గోల్డ్ ఇటిఎఫ్ నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ మొదటిసారి రూ.1 లక్ష కోట్ల మైలురాయిని అధిగమించింది. కాగా.. గడిచిన నెలలో సిప్ ద్వారా ఈక్విటీ ఫండ్స్‌లోకి యథాతథంగా రూ.29,529 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

**HDFC BANK**
We understand your world

**నమోదిత కార్యాలయం :** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబై-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబై-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ పోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు బహిరంగ నోటీసు.**

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ బప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి **20 నవంబరు, 2025**న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోస్ చేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

| క్ర సం. | లోన్ అకౌంట్ నెం. | రుణగ్రహీతల పేరు | 10 నవంబరు, 2025 నాటికి బకాయి మొత్తం | విక్రయ నోటీసు తేది |
|---|---|---|---|---|
| 1 | XXXXXXXXXX9677 | బి.రమణరాజు | 7,17,445.30 | 11-11-2025 |
| 2 | XXXXXXXXXX4528 | రామకృష్ణ మైలపల్లి | 34,634.83 | 11-11-2025 |
| 3 | XXXXXXXXXX4141 | లలిత కుర్ర | 45,400.91 | 11-11-2025 |
| 4 | XXXXXXXXXX7403 | ఐ. మురళీ చంద్రన్ | 6,99,664.00 | 11-11-2025 |
| 5 | XXXXXXXXXX3598 | త్రినాథ్ సిగడం | 9,65,892.08 | 11-11-2025 |
| 6 | XXXXXXXXXX3864 | యమ్మనూరు గీతాంజలి | 9,53,880.09 | 11-11-2025 |
| 7 | XXXXXXXXXX9265 | టి.గుణ ప్రసాద్ | 2,57,756.00 | 11-11-2025 |
| 8 | XXXXXXXXXX5341 | పూజారి అనసూయ | 1,01,952.82 | 11-11-2025 |
| 9 | XXXXXXXXXX4370 | పూజారి తరుణ్ | 1,82,561.00 | 11-11-2025 |
| 10 | XXXXXXXXXX3943 | శేఖర్ గుండల | 2,51,238.57 | 11-11-2025 |
| 11 | XXXXXXXXXX7099 | నియోటియ అంకిత్ | 2,80,428.96 | 11-11-2025 |
| 12 | XXXXXXXXXX3590 | మాకినేని అశోక్ చక్రవర్తి | 4,89,134.82 | 11-11-2025 |
| 13 | XXXXXXXXXX3395 | కొర్రు నరేష్ కుమార్ రెడ్డి | 10,07,942.00 | 11-11-2025 |
| 14 | XXXXXXXXXX6663 | లోకేష్ కుమార్ కొంబేటి | 4,84,586.41 | 11-11-2025 |
| 15 | XXXXXXXXXX7161 | సాగి నారాయణ రాజు | 10,03,978.33 | 11-11-2025 |
| 16 | XXXXXXXXXX2891 | ఎమ్.గౌస్ మొహద్దీన్ | 1,21,955.82 | 11-11-2025 |
| 17 | XXXXXXXXXX9982 | మల్లూరి పోలరాజు | 5,12,234.06 | 11-11-2025 |

తేది : 13.11.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

**kotak**
**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
సమోధిత కార్యాలయం: 27బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ), ముంబై - 400051
కార్పొరేట్ కార్యాలయం: కోటక్ ఇన్నినిటీ, బిల్డింగ్ నం 21, ఇన్నినిటీ పార్క్, జనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (తూ), ముంబై-400097 www.kotak.com

**వేలం-నోటీసు**

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేయవలసి వచ్చింది.

**దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదిన/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-**
**తేది : 24-నవంబర్-2025, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం : సంబంధిత శాఖ ఆవరణాలు**

| ఎపిఎల్ఎపిఎసి | కక్షిదారుని పేరు | రాష్ట్రం | ఉప ప్రదేశం | శాఖ పేరు | స్థూల బరువు |
|---|---|---|---|---|---|
| GLN3909963 | పులకన రాధా | ఆం.ప్ర | విజయవాడ | నరసరావుపేట | 362.1 |
| GLN3889121 | లక్ష్మి కుమారి దైవల | ఆం.ప్ర | విజయవాడ | గాజువాక | 251.9 |
| GLN3733783 | లక్ష్మి కుమారి దైవల | ఆం.ప్ర | విజయవాడ | గాజువాక | 260.1 |
| GLN4032898 | పెద్దె ఆంజనేయులు | ఆం.ప్ర | విజయవాడ | ఆదోని | 176.7 |
| GLN4002755 | గుత్తికొండ బాల మురళీ కృష్ణ | ఆం.ప్ర | విజయవాడ | గాయత్రి నగర్ | 146.7 |
| GLN4041403 | సైకం సత్య రాజు | ఆం.ప్ర | విజయవాడ | లబ్బీపేట | 121.8 |
| GLN4019271 | నేలపట్ల వీర్యయ్య | ఆం.ప్ర | విజయవాడ | నందిగామ | 110.7 |
| GLN3607581 | దట్ల శ్రీదేవి | ఆం.ప్ర | విజయవాడ | సత్యనారాయణపురం | 153.8 |
| GLN4002760 | గుత్తికొండ బాల మురళీ కృష్ణ | ఆం.ప్ర | విజయవాడ | గాయత్రి నగర్ | 119 |
| GLN4065248 | మద్దిపాటి విజయదుర్గ | ఆం.ప్ర | విజయవాడ | గాయత్రి నగర్ | 83.7 |
| GLN3792552 | కోదూరు సబ్జన్ | ఆం.ప్ర | విజయవాడ | కదిరి | 106.1 |
| GLN3807277 | అల్లూరి అనురాధా | ఆం.ప్ర | విజయవాడ | దానవాయిపేట | 128.1 |
| GLN3683710 | మనుపాటి సురేష్ బాబు | ఆం.ప్ర | విజయవాడ | నందిగామ | 107.1 |
| GLN4061727 | దారా సుబ్రహ్మణ్యం | ఆం.ప్ర | విజయవాడ | దానవాయిపేట | 74 |
| GLN4052556 | నేలపట్ల సిహెచ్ గోపయ్య | ఆం.ప్ర | విజయవాడ | నందిగామ | 60 |
| GLN4063342 | బొర్రా మనోజ్ కుమార్ | ఆం.ప్ర | విజయవాడ | దానవాయిపేట | 62.4 |
| GLN3879466 | రాజోళ్ళ రత్నాకర్ రెడ్డి | ఆం.ప్ర | విజయవాడ | కదిరి | 56.3 |
| GLN4047784 | జె ఖాదర్ భాషా | ఆం.ప్ర | విజయవాడ | అనంతపురం | 46.8 |
| GLN3842626 | జె ఖాదర్ భాషా | ఆం.ప్ర | విజయవాడ | అనంతపురం | 53.6 |
| GLN3574955 | షేక్ మజీద్ | ఆం.ప్ర | విజయవాడ | కడప | 48.4 |
| GLN3876410 | లాల ప్రకాష్ | ఆం.ప్ర | విజయవాడ | అరండల్‌పేట | 38.7 |
| GLN3811950 | షేక్ భాజా వలి | ఆం.ప్ర | విజయవాడ | మెయిన్ రోడ్డు | 42.5 |
| GLN3984546 | చిలకల రాజ్య లక్ష్మి | ఆం.ప్ర | విజయవాడ | తెనాలి | 32.7 |
| GLN4001252 | సారిపిల్లి తవిటి నాయుడు | ఆం.ప్ర | విజయవాడ | గాజువాక | 27 |
| GLN3785123 | ముత్యపు శ్రీనివాస రావు | ఆం.ప్ర | విజయవాడ | దానవాయిపేట | 33.6 |
| GLN3891652 | మొహమ్మద్ రియాజుద్దీన్ | ఆం.ప్ర | విజయవాడ | లలితానగర్ | 25.59 |
| GLN3989049 | ఎర్రుపాటి సుబ్బలక్ష్మమ్మ | ఆం.ప్ర | విజయవాడ | మార్కాపురం | 25.6 |
| GLN3825270 | ఎస్ మహబూబ్ భాషా | ఆం.ప్ర | విజయవాడ | కదిరి | 17.3 |
| GLN4067848 | కుయిలంగి మోహన్ దాస్ | ఆం.ప్ర | విజయవాడ | ద్వారకానగర్ | 17.4 |
| GLN3781713 | శ్యామ్ వెంకటేష్ మజ్జి | ఆం.ప్ర | విజయవాడ | తాడేపల్లిగూడెం | 15.9 |
| GLN3913791 | జి మునేంద్రయ్య | ఆం.ప్ర | విజయవాడ | పలమనేరు | 17.9 |
| GLN3981857 | పొప్పొళ్ళు హిమ బిందు | ఆం.ప్ర | విజయవాడ | తాడేపల్లిగూడెం | 12.7 |
| GLN3794405 | మురికిపుడి నాగరాజు | ఆం.ప్ర | విజయవాడ | ఎమ్‌జి రోడ్డు | 13 |
| GLN3665084 | కత్తి జనారెడ్డి | ఆం.ప్ర | విజయవాడ | విద్యానగర్ | 13.8 |
| GLN3755761 | కొరదా జయంతి | ఆం.ప్ర | విజయవాడ | దానవాయిపేట | 10.6 |
| GLN3924540 | సైయ్యద్ ఆరాఫత్ | ఆం.ప్ర | విజయవాడ | లలితానగర్ | 11.67 |
| GLN3783787 | ద్రాక్షారావు ఉమేష్ | ఆం.ప్ర | విజయవాడ | అనకాపల్లి | 6.3 |

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఓరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం పక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.
ఫోన్- 9110330228

**HDFC BANK**
We understand your world

**బంగారు ఆభరణాల వేలం ప్రకటన**

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ